విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
శుక్రవారం 30 మే 2025

# వచ్చే ఎన్నికల్లో కడపలో వైసీపీ అడ్రస్ గల్లంతవుతుంది

- మహానాడుకు వచ్చిన జన స్పందన అలానే ఉంది
- మహానాడు బహిరంగసభ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి
- రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు గారే ఒక బ్రాండ్
- నారా లోకేష్ గారి ఆధ్వర్యంలో పార్టీ శక్తి ఏంటో చూపించాం..ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం, మే 29(అనంత ప్రభ )

వచ్చే ఎన్నికల్లో కడప జిల్లాలో వైసీపీ అడ్రస్ గల్లంతవుతుందని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. జగన్ రెడ్డి తన ఇలాకాగా చెప్పుకునే కడప జిల్లాలో నిర్వహించిన మహానాడు గ్రాండ్ సక్సెస్ అయిందన్నారు. చివరి రోజు జరిగిన బహిరంగ సభకు అనంతపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో భారీ వాహన ర్యాలీతో, వేలాదిమంది కార్యకర్తలతో కలిసి వెళ్లారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కడప జిల్లాలో మహానాడు జరగలేదని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, నారా లోకేష్ గారి ఆధ్వర్యంలో తొలిసారి ఇక్కడ మహానాడు జరిగిందన్నారు. మహానాడు కడపలో నిర్వహించాలన్న రోజు నుంచి నారా లోకేష్ గారు ముందుండి నడిపించారన్నారు. మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ సత్తా ఏంటన్నది మొత్తం రాష్ట్రమే కాకుండా దేశంలో అన్ని రాజకీయ పార్టీలు చూశాయన్నారు. గత ఎన్నికల్లో కడప జిల్లాలో 7సీట్లు తెలుగుదేశం పార్టీ గెలుచుకుందని.. ఈసారి 10కి 10గెలవడమే కాకుండా రాయలసీమలో 54స్థానాల్లో విజయం సాధిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందని భవిష్యత్ లో చేపట్టబోయే కార్యక్రమాల గురించి కూడా కడప వేదికగా చెప్పారన్నారు. ముఖ్యంగా రాయలసీమలో ప్రాజెక్టులు, స్టీల్ ప్లాంట్, ఇతర వాటికి గురించి ముఖ్యమంత్రి కీలక ప్రకటనలు చేశారన్నారు. ఇటు నారా లోకేష్ గారు కూడా ఇది నా తెలుగు కుటుంబం పేరుతో ప్రకటించిన ఆరు శాసనాల గురించి ఇప్పటికే రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. మహానాడును ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసేందుకు వచ్చిన ప్రతి కార్యకర్తకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు కృతజ్ఞతలు తెలియజేశారు

## ఆరోగ్యకరమైన ధర్మవరం లక్ష్యంగా మంత్రి సత్య కుమార్ యాదవ్



ధర్మవరం. మే 29 (అనంత ప్రభ)

ధర్మవరం టౌన్‌లో గత పాలకుల నిర్లక్ష్యం, అవినీతిగల పరిపాలన కారణంగా డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా విచ్ఛిన్నమై, ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురయ్యారు. ఈ పరిస్థితిని సవాలుగా తీసుకున్న రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం శాసనసభ నియోజకవర్గానికి నాయకత్వం వహిస్తున్న సత్యకుమార్ యాదవ్ గారి ఆదేశాల మేరకు మునిసిపాలిటీ అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా టౌన్‌లోని ప్రధాన కాలువలలో పూడికతీత (సిల్ట్ క్లియరెన్స్) పనులు మునిసిపాలిటీ ఆధ్వర్యంలో ప్రారంభించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని నేడు మునిసిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ గారు, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు గారు, ఇతర మునిసిపల్ అధికారులు కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు గారు మాట్లాడుతూ, పురానికమైన కాలువలు శుభ్రంగా లేకపోవడం వల్లే ప్రతి వర్షాకాలంలో నీటి నిల్వలు, చెత్త పోకడలు, మురికి ప్రవాహం వంటి సమస్యలు ఉద్భవిస్తున్నాయి. ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని, ఈ డ్రైనేజీ శుద్ధి పనులను అత్యవసరంగా చేపట్టడం జరిగింది. పనులను వేగంగా, నాణ్యతతో పూర్తి చేయడం మా ప్రధాన లక్ష్యం. ఇటీవల కాలంలో మంత్రి సత్యకుమార్ గారి నాయకత్వంలో ధర్మవరం పట్టణంలో అనేక మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడుతున్నాయి. ఈ పూడికతీత పనులు కూడా ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టిన చర్యల్లో ఒక భాగమని మునిసిపల్ హరీష్ బాబు పేర్కొన్నారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ధర్మవరం పట్టణాన్ని శుభ్రమైన, ఆరోగ్యకరమైన నివాస ప్రాంతంగా మార్చే దిశగా ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, సిబ్బంది, జూటూరు వెంకటేష్

## పిఎంజెఎవై స్కీమ్ (ఆయుష్మాన్ భారత్ యోజన) జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలి



పుట్టపర్తి. మే 29 (అనంత ప్రభ)

జిల్లా వైద్యశాఖ అధికారి ఆధ్వర్యంలో వారం వారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైద్యులకు, మెడికల్ సిబ్బందికి జిల్లా వైద్య సేవపై పలు అంశాలపై సమీక్షించాలి

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పిఎంజెఎవై స్కీమ్ (ఆయుష్మాన్ భారత్ యోజన) జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలి అని ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా అమలు యూనిట్ కమిటీ సమావేశం

జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ శ్రీదేవి, జిల్లా వైద్య శాఖ అధికారి ఫిరోజ్ బేగం, హిందూపురం ఆసుపత్రి డి సి హెచ్ ఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యశాఖ అధికారి ఆధ్వర్యంలో వారం వారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైద్యులకు, మెడికల్ సిబ్బందికి జిల్లా వైద్య సేవపై పలు అంశాలపై సమీక్షించాలి కోవాలని అటువంటి నివేదికలు నాకు అందజేయాలని ఆదేశించారు. ఈ పథకం వలన

కార్మికులకు సామాజిక భద్రత కల్పించడం, వారి ఆరోగ్య ప్రయోజనాలు మరియు వైద్య సంరక్షణను నిర్ధారించడం ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తోంది. ఇది మరింత ఉత్పాదక శ్రామిక శక్తికి, 'విక్షిత్ భారత్' దిశగా పనిచేయడానికి దారితీస్తుంది. హిందూపూర్ పట్టణంలో బాలాజీ ఆసుపత్రి, స్పందన ఆస్పత్రి, రాఘవేంద్ర, తేజ ఆసుపత్రుల పీఎంజేవై సేవలపై, సమీక్షించారు, కదిరి ప్రభుత్వ ఆసుపత్రి నందు వైద్య సేవలపై ఆరా తీశా-రు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఫిర్యాదుదారునికి నోటీసునేరం రుజువైతే చార్జ్ షీట్ లేకుంటే ఫైనల్ రిపోర్ట్

- మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్
- మిస్టేక్ ఆఫ్ లా
- సివిల్ నేచర్
- నాన్ కాగ్నిజబుల్
- ఫాల్స్ కేస్ ,



ఉరవకొండ. మే 29 (అనంత ప్రభ)

ఒక కేసులో నేరం నిరూపణ అయితే పోలీసులు చార్జ్ షీట్ వేస్తారు. అట్లు కాని పక్షంలో కోర్టుకు ఫైనల్ రిపోర్ట్ సమర్పిస్తారు.ఒక కేసును దర్యాప్తు జరిపి దాని గురించి అన్ని విధములైన చర్యలు తీసుకుని మరి ఎలాంటి సమాచారం పరిష్కారం రాబట్టడానికి వీలు కాదని తృప్తికరమైన కారణములు లభిస్తే దానిని అన్ డిటెక్టబుల్ క్రైమ్ గా పరిగణించి దాని గురించిఫైనల్ రిపోర్టులో సంబంధిత కోర్టు వారికి పంపించాలి.

సాధారణంగా పోలీసులు వాస్తవిక తప్పు, చట్టపరమైన తప్పు, పౌరస్వభావం, అబద్ధం, నేరం కానీ కేసుగా నిర్ధారణకు వచ్చి విచారణ ముగింపు నివేదికను కోర్టు వారికి సమర్పిస్తారు. ఒకవేళ అభియోగాలు నిరూపణ అయితే చార్జ్ షీట్ అనగా అభియోగాల నమోదు పత్రాన్ని సమర్పిస్తారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఫిర్యాదుదారునికి జారీ చేసిన ఫిర్యాదుదారుని నోటీసు కాపీ కూడా ఫైనల్ రిపోర్టుకు జత చేసి పంపించవలెను.

మిస్టేక్ ఆఫ్ ఫాక్ట్, మిస్టేక్ ఆఫ్ లా, సివిల్ నేచర్, నాన్ కాగ్నిజబుల్, ఫాల్స్ ఈ విధంగా కేసుల స్వభావాన్ని పరిగణించినప్పుడు దర్యాప్తు జరపటంలో జాప్యం లేకుండా తొందరగా కోర్టు వారికి, ఫిర్యాదుదారునికి జారీ చేసిన నోటీసు కాపీని జతపరిచి ఫైనల్ రిపోర్టును ఇన్స్పెక్టర్ ద్వారా సంబంధిత కోర్టు వారికి ఆలస్యం లేకుండా పంపాలి.

ఫైనల్ రిపోర్టు లోని విషయాలు మెజిస్ట్రేట్ అంగీకరిస్తే కేసు పరిష్కరించిన విషయం గురించి, రెఫర్ నోటీసు యొక్క నంబర్ గుర్తించి ప్రొసీడింగ్స్ జారీ చేస్తారు. దీనిని ఫైనల్ రిపోర్టు ఆఫీసు కాపీలో నమోదు పర్చాలి.

ఎఫ్ ఐ ఆర్ ఇండెక్స్ నందు, సంబంధిత కేసు ఫైలు డాకేట్ పైన నమోదు పరచాలి. ప్రొసీడింగ్స్ ముట్టిన వెంటనే ఆ విషయం గురించి కేసు డైరీలో వ్రాసి సీఐ కి పంపించాలి.

## కడప మహానాడులో యాడికి మండల తెలుగు తమ్ముళ్లు





యాడికి, మే 29 (అనంత ప్రభ)

తెలుగుదేశం పార్టీ కడపలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమానికి యాడికి మండల తెలుగు తమ్ముళ్లు భారీగా తరలి వెళ్లారు. యాడికి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య ఆధ్వర్యంలో యాడికి మండలంలోని పలు గ్రామాల నుండి మహానాడు సభకు బయలుదేరిన తెలుగు తమ్ముళ్లు మెడలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులు ధరించి, తెలుగుదేశం పార్టీ జెండాలు చేతపట్టి జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రతిబింబిస్తూ తెలుగుదేశం పార్టీ ఏర్పడిందని, తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కార్యక్రమాల్లో మహానాడు ముఖ్యమైనదని తెలిపారు. మహానాడు సభకు బయలుదేరిన వారిలో మాదాల అనిల్, పరిమి చరణ్, రవికుమార్ రెడ్డి, చలమారెడ్డి, నెట్టికంటయ్య, అనిత, పరిమి శ్రీహరి, విశ్వనాథ్, గుండా నారాయణస్వామి, తిరంపురం నీలకంఠ, వెలిగండ్ల ఆదినారాయణ, కోడూరు నీలకంఠారెడ్డి, నరసింహ చౌదరి, పిన్నేపల్లి సూర్యనారాయణ రెడ్డి, చిట్టెము చంద్రశేఖర్ రెడ్డి, బొట్టు శేఖర్, మధురాజు, వెలిగండ్ల ఉపేంద్ర, హాజీ తదితర తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు

## జూన్ 2న తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా జయప్రదం చేయండి



ఆత్మకూరు, మే 29 (అనంత ప్రభ )

ఆత్మకూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద జూన్ రెండవ తేదీన సిపిఐ ఆధ్వర్యంలో జరుగు ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ ఒక ప్రకటనలు పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా ఆత్మకూరు మండలం సిపిఐ కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ మాట్లాడుతూ పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలి. ఒక్కో ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల చొప్పున ఇవ్వాలని అదేవిధంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని చెప్పి డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ధర్నా కార్యక్రమాలను నిర్వహిస్తున్న సందర్భంలో ఆత్మకూరు మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం మండల వ్యాప్తంగా బడుగు బలహీన వర్గాలు నిరుపేదలు వ్యవసాయ కూలీలు అందరూ 2 వ తేదీ ధర్నా జయప్రదం చేయాలని కోరుచున్నాను అదేవిధంగా హంద్రీనీవా కాల్వకు సంబంధించి కాలువ వెడల్పు చేయాలని రాప్తాడు నియోజకవర్గం లో 50 వేల ఎకరాలకు ఆయకట్టు నీరు ఇవ్వాలని దాని ద్వారా పిల్ల కాలువలు తీయించాలి. భవిష్యత్ ప్రణాళిక హంద్రీనీవా ద్వారా ఆయకట్టు నీరు ఇచ్చేంతవరకు సిపిఐ పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్నిహెచ్చరించడం జరిగింది. అదేవిధంగా సిపిఐ పార్టీ మహాసభలు గ్రామ-స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ఈ యొక్క మహా-సభలు నిర్వహించుకుంటున్నాం అందులో భాగంగా ఆత్మకూరు మండల కేంద్రంలో గ్రామ శాఖలో మహాసభలు నిర్వహించి ఈ మహాసభల్లో కార్యకలాపాలు చర్చించి స్థానిక సమస్యలపై నిరంతరం పోరాటం చేసేందుకు సిద్ధమవుతాం అని నీళ్లు పాల రామకృష్ణ అన్నారు.

# అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, మే 29 (అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో కీర్తిశేషులు కొంగనపల్లి వెంకటరాముడు 4వ వర్ధంతి సందర్భంగా ఆయన భార్య కొంగనపల్లి నాగమణి, పెద్ద కుమారుడు గోపాల్, కోడలు అంజలి, చిన్న కుమారుడు వేణు, కోడలు లలిత, మనవళ్లు యస్మిత్ రాజ్, పునీత్ రామ్ వీరి కుటుంబము దాతృత్వముతో ఆశ్రమంలోని వృద్ధులకు మంచి విందు ఏర్పాటు చేయించి ఆశ్రమంలోని నిరాశ్రయులను ప్రేమించి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ ఒక వ్యక్తికి గాయాలు



యాడికి, మే 29 (అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రంలోని వినాయకుని గుడి సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఒక వ్యక్తికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు యాడికి మండల కేంద్రానికి చెందిన రూప మదనమోహన్ తన ద్విచక్ర వాహనంతో ఇంటికి వెళ్తూ మరొక ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన సంఘటన జరిగిందని, మదనమోహన్ కి గాయాలవ్వగా యాడికి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తాడపత్రి కి తరలించారని తెలిపారు

# వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ఆహ్వానించిన బొంబాయి రమేష్ నాయుడు




యాడికి, మే 29(అనంత ప్రభ )

యాడికి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీమతి ఉమాదేవి బొంబాయి రమేష్ నాయుడు ( ఎంపీపీ ) వారి ఇంట జరిగే వివాహ వేడుకకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని తాడేపల్లిలోని వారి నివాసం వెళ్లి ఆహ్వానించారు. అనంతరం అక్కడే ఉన్న పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డిని కూడా ఈ వివాహ వేడుకలకు రావాల్సిందిగా కోరడం జరిగింది.

# నేడు ఉండ బండలో హుండీ లెక్కింపు.



ఉరవకొండ. మే 29 (అనంత ప్రభ)

నియోజకవర్గ పరిధిలోని విడపనకల్ మండలం ఉండ బండ గ్రామంలో శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో శుక్రవారం హుండీ లెక్కిస్తున్నట్లు దేవస్థాన ఈవో విజయ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

భక్తులు సమర్పించిన హుండీ కానుకలను పర్యవేక్షణ అధికారి ఆధ్వర్యంలో లెక్కిస్తున్నట్లు ఈవో విజయ్ కుమార్ తెలిపారు.

హుండీ లెక్కింపులో పాల్గొనే వ్యక్తులు సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొనాలని ఈఓ విజయ్ కుమార్ పేర్కొన్నారు..

# నేడు ఉండ బండలో హుండీ లెక్కింపు.



ఉరవకొండ. మే 29 (అనంత ప్రభ)

ఉరవకొండ పట్టణంలోని ఐదో సచివాలయంలో వైద్య ఆరోగ్య సిబ్బందికి ప్రజలకు సీజనల్ వ్యాధులు కరోనా పై ఉరవ కొండ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి గురువారంఅవగాహన కల్పించారు .ప్రజలు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించినప్పుడే వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా నివారణ చర్యలు తీసుకున్నట్లు ఆయన చెప్పారు . రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేయాలని ఆయన వైద్య ఆరోగ్య సిబ్బందిని కోరారు .ఈ సమావేశంలో హెల్త్ అసిస్టెంట్లు రాఘవేంద్ర , నిమ్మల వెంకటేశు , ఏఎన్ఎం , ఎమ్మ ఎల్ హెచ్ పి ఆనంద్ ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ లో యోగాపై వ్యాస రచన పోటీ



యాడికి, మే 29 (అనంత ప్రభ )

ప్రతిరోజు యోగా చేయడం వలన మానసిక ప్రశాంతత పొందవచ్చునని ఎంపీడీవో కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. యోగాంధ్ర లో భాగంగా గురువారం యాడికి మండల కేంద్రంలోని స్టార్ పారడైజ్ హైస్కూల్ లో యోగ పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక జీవితంలో ఒత్తిడి వల్ల ఎంతోమంది కష్టపడుతున్నారని వాటి వల్ల శారీరక మానసిక సమస్యలు వస్తున్నాయని వాటికి చెక్ పెట్టే శక్తి యోగాకు మాత్రమే ఉన్నదని, విద్యార్థులు యోగా సాధన ద్వారా ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయవచ్చునని తెలిపారు. అనంతరం వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సెక్రెటరీ హాజీవలీ, మహిళా సంరక్షణ కార్యదర్శి కృష్ణాంజలి, స్టార్ పారడైజ్ హై స్కూల్ మేనేజ్మెంట్ నాగేంద్ర, ఉపాధ్యాయులు కుమారి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ నలుగురి పాత్ర పోషిస్తున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు



యాడికి, మే 29 (అనంత ప్రభ)

నంద్యాల జిల్లా బెలూం గ్రామంలో నివసిస్తున్న హుస్సేనమ్మ అనే మహిళ అనారోగ్యంతో గురువారం మరణించగా మృతురాలికి ఇద్దరు కూతుళ్లు ఉండడం, బంధువులు ఎవరు లేకపోవడంతో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ని సంప్రదించగా, విషయం తెలుసుకున్న వెంటనే ఫౌండేషన్ సభ్యులు యాడికి నుంచి బెలూం గ్రామానికి వెళ్లి హుస్సేనమ్మ అంత్యక్రియలను ఇస్లాం సాంప్రదాయ ప్రకారం పూర్తి చేయడం జరిగింది. ముస్లిం సంప్రదాయం ప్రకారం డోలీలో మృతదేహాన్ని స్మశానానికి తీసుకు వెళ్లాల్సి రావడంతో డోలిని మసీదు నుంచి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులే మృతురాలి ఇంటి వద్దకు తీసుకొని వచ్చి అక్కడ నుంచి స్మశానానికి ఒకటిన్నర కిలోమీటర్ దూరం తమ భుజాల మీదే మోసుకొని వెళ్లడం జరిగింది. అయిన వాళ్లు ఎవరు లేని వారికి ఆపద్బాంధవుల వలె వచ్చి అంత్యక్రియలు పూర్తి చేసినందుకు మృతురాలి కూతుర్లు, మనవళ్లు, అల్లుళ్ళు మరియు గ్రామ ప్రజలు యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ యాడికి ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ ,గౌరవాధ్యక్షులు చందగాని ధ్రువ నారాయణ, సాకరే శంకరప్ప, పర్లపాటి మహేంద్ర (అప్పేచెర్ల/తిమ్మాపురం), కావలి సుధాకర్ (వెంకటాంపల్లి), టి. లక్ష్మీకాంతమ్మ పాల్గొన్నారు

# ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకి ప్రమోషన్లలో అన్యాయం చేస్తే సహించబోము



అనంతపురం, మే 29(అనంత ప్రభ )

అనంతపురం ఈరోజు జరుగుతున్న స్కూల్ అసిస్టెంట్ల కు పోస్టింగులు ప్రమోషన్లు రిజర్వేషన్ పాటించాలని అడక్వసి అమలుపరచాలని డీఈఓ గారిని కోరడం జరిగింది. మా విజ్ఞప్తిని మన్నించి కౌన్సిలింగ్ను మధ్యాహ్నంకు మూడు గంటలకు వాయిదా వేయడం జరిగింది. అన్ని రకాల పోస్టు రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని డి.ఈ.ఓ. గారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. జీవో నెంబర్ 77ను సక్రమంగా అమలుపరచాలని దళిత గిరిజన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ప్రమోషన్లు ఇరువై నాలుగు మందికి ఇవ్వాలని. అనంతపురం జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నెరమెట్ల ఎల్లన్న. ఆర్.ఈ.ఎఫ్. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రామచంద్ర, ఆర్.పి.ఎస్.రాష్ట్ర అధ్యక్షులు జీవీ ఉజ్వల్, యమ్.ఎస్.యఫ్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్, జై భీమ్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు, ఆకులేడు ఓబులేష్, ఎంఎస్ఎఫ్ నాయకులు శివ యాలేరు, శివశంకర వరప్రసాద్, గంగాధర ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# మెరుగైన చికిత్స నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం వెంకటరమణ



శింగనమల, మే 29 (అనంత ప్రభ )

శింగనమల మండలం గురుగుంట్ల గ్రామానికి చెందిన నారాయణ నాగలక్ష్మి కుమారుడు నాగార్జునకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన వైసిపి నాయకులు నాగులగుడం వెంకటరమణ


ఈ సందర్భంగా వైసీపీ నాయకులు దాసరి వెంకటరమణ మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం

బుక్కరాయ సముద్రం మండలం సోములదొడ్డి గ్రామ సమీపాన యాక్సిడెంట్ గురై తీవ్ర గాయాలతో కర్నూలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగార్జునకు ఆసుపత్రికి వెళ్లి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన నాగలగుడం దాసరి వెంకటరమణ తీవ్ర గాయాలైన చికిత్స పొందుతున్న నాగార్జునకు మనోధైర్యాన్ని నింపారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు

మెరుగైన వైద్యం నిమిత్తం ఇంకా ఆర్థిక సహాయం చేయడానికి సహకరిస్తానని నాగార్జున తల్లిదండ్రులకు తెలిపారు

అలానే ఓబుళపతి ఆదినారాయణ హరి రామంజి పవన్ ఆంజనేయులు చికిత్స పొందుతున్న నాగార్జునతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని తెలిపారు.

# జర్నలిస్టుల అక్రిడేషన్ గడువు మరో మూడు నెలల పొడిగింపు



GOVERNMENT OF ANDHRA PRADESH
DEPARTMENT OF INFORMATION AND PUBLIC RELATIONS::VIJAYAWADA

Memo No. 005222/MR/2024 Dated:29.05.2025

Sub:-I&PR Dept.,- Media Relations Section- Extension of Validity of accreditations for another period of three (3) months from 01.06.2025 to 31.08.2025- Instructions- Issued- Reg.

Ref:- 1) Letter No.005222/MR/2024 dt:24.12.2024 addressed to the Government.
2) Letter No.005222/MR/2024 dt:30.12.2024 addressed to the Government.
3) Letter No.005222/MR/2024 dt:25.02.2025 addressed to the Government.
4) Letter No.005222/MR/2024 dt:26.05.2025 addressed to the Government.

It is to inform that, Official Committee has prepared the new accreditation rules, 2025 with the guidance and consultation the Hon'ble Minister for Information and Public Relations & Housing and the final draft has been submitted to the Government for the perusal and issuing the new Guide lines for accreditation for journalists.

In the process of issuance of the new Accreditation Rules 2025 the proposals are in active consideration and the final orders are awaited from Government. In view of the above circumstances, in the reference 3rd cited, Government have been requested to extend validity of the accreditation cards for further period of three months i.e., from 01.06.2025 to 31.08.2025 to avoid inconvenience to the working Journalists as desired by the Hon'ble Minister for I&PR and Housing, the Government has permitted to extend the validity of existing media accreditation cards to the Media representatives.

Therefore, all the DIPROs are instructed to take necessary action for extending validity of existing accreditation cards for another period of three (3) months temporarily i.e., from 01.06.2025 to 31.08.2025 or till the issue of new accreditation cards whichever is earlier to the existing accredited Journalists who are presently working, after obtaining the list from the concerned Heads of Organizations. In this connection a press note have to be issued accordingly by all concerned officer.

for Director

To
The DIPROs in the State.
Copy to the Regional Joint Directors in the State.

ఉరవకొండ. మే 29 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు శ్రీ హిమాన్షు శుక్ల గురువారం ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మే 31 నాటికి అక్రిడిటేషన్ కార్డులు పనిచేస్తున్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని ఆ ప్రకటనలో సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు శ్రీ హిమాన్షు శుక్ల తెలియజేశారు.

# బక్రీద్ నమాజ్ కొరకు పట్టణంలోని జామియా మసీదులో సమావేశమైన ముస్లిం మత పెద్దలు



ధర్మవరం. మే 29 (అనంత ప్రభ)

ధర్మవరం పట్టణంలోని జామియా మస్జిద్ కమిటీ సభ్యుల అధ్యక్షతన ధర్మవరంలోని అంజుమున్ కమిటీ సభ్యులు పట్టణంలోని వివిధ మసీదు ముస్లిం మత పెద్దలు మరియు ఇమామ్ సహబ్ లు మౌలానాలు తో చర్చించి అందరి సమక్షంలో ఈ సంవత్సరం బక్రీద్ పండుగ నమాజ్ మునుపటి లాగే ఈ సంవత్సరం కూడా బెంగళూరు రోడ్ లోని కాలనీ ఈద్గా మైదానంలో మాత్రమే 07/06/25 అనగా శనివారం ఉదయం ఏడు గంటల 30 నిమిషాలకు నమాజ్ కొరకు జమాత్ నిలబడునని తీర్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరంలోని ముస్లిం సోదరులు పెద్దలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సమయానికి ముందే ఈద్గా మైదానంలో చేరుకోవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు వివిధ మసీదు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# ట్యాంకర్లతో కూడేరు ప్రజల త్రాగునీటి దాహార్తిని తీరుస్తున్న సర్పంచ్ మీనుగా లలితమ్మ




కూడేరు, మే29 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని గత 15 రోజుల నుండి పలు కాలనీలలో పంచాయతీ మోటర్ బోర్లు ఎండిపోవడంతో ప్రజల కు తాగునీటి ఇబ్బందులు తప్పడం లేదు. ఈ విషయమై త్రాగునీటి సమస్యను స్థానిక ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకోవడంతో ఆమె వార్డు మెంబర్లు చొరవ తీసుకుని ప్రజలు ఇబ్బందులను అధిగమించాలని తాగునీటి సమస్య తీర్చాలని 4 ట్యాంకర్ల ద్వారా కాలనీలకు నీటి సరఫరా చేస్తున్నట్లు సర్పంచ్ లలితమ్మ విలేకరులకు తెలియజేశారు , ఈ విషయంపై ఆర్డబ్ల్యూఎస్ అధికారులు వెంటనే స్పందించి వెంటనే బోర్లు వేపించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు, ఇలాగే నీటితో సమస్య కొనసాగితే కూడేరు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

# కడప మహానాడు కు తరలి వెళ్లిన చోళసముద్రం తెదేపా నాయకులు



కూడేరు, మే 29 (అనంతప్రభ)

కడపలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి కూడేరు మండలం చోళ సముద్రం పంచాయతీ నుండి సర్పంచ్ అధ్యక్షతన వాహనాలలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు తరలి వెళ్లారు, ఈ సందర్భంగా మహానాడు కార్యక్రమంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. మూడు రోజులు పాటు మహానాడు కార్యక్రమాన్ని వీక్షించి అనంతరం గురువారం రోజున కడప నుండి మహానాడు కార్యక్రమాన్ని ముగించుకొని సొంత గ్రామాలకు విను తిరిగారు.

# అనంతపురం నుండి కడప మహానాడు బయలుదేరిన తెలుగుదేశం



అనంతపురం, మే 29 (అనంత ప్రభ )

అనంతపురం ఒకటావా డివిజన్ (ఎర్రనేలా కొట్టాల )నుండి రాము,చంద్రమౌళి జనార్దన్ రెడ్డి పెయింటర్ వెంకటేష్,శీనప్ప నగేష్,కాంట్రాక్టర్ నారాయణ చిన్న మరియు తెలుగుదేశం మిత్రమా బృదాం కలసి కడపలో జరుగు మహానాడు కుభారీగా తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు,కడప కు వాహనాలుద్వారా బయలుచేరడం జరిగింది.

# కడప మహానాడు కార్యక్రమంలో బండారు శ్రావణ శ్రీ ని కలిసిన శింగనమల నాయకులు



శింగనమల, మే 29 (అనంత ప్రభ )

3వ రోజు కడపలో జరుగుతున్న భారీ మహానాడు కార్యక్రమంలో సింగనమల గౌరవ శాసన సభ్యురాలు బండారు శ్రావణ శ్రీ మర్యాదపూర్వకంగా కలిసిన అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి మాసుల చంద్రమోహన్ దండు విజయ్ కుమార్ కొయ్యగూర పెద్దన్న మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది

# కడప మహానాడు కార్యక్రమంలో బండారు శ్రావణ శ్రీ ని కలిసిన శింగనమల నాయకులు



శింగనమల, మే 29 (అనంత ప్రభ )

కడపలో జరుగుతున్న భారీ మహానాడు కార్యక్రమంలో భాగంగా సింగనమల గౌరవ శాసన సభ్యురాలు బండారు శ్రావణ శ్రీ మర్యాదపూర్వకంగా కలిసిన సింగనమల ఆయకట్టు ప్రెసిడెంట్ సత్యనారాయణ, మట్లగొంది టిడిపి నాయకుడు కాయల అనిల్ కుమార్, మరియు మట్లగొంది సర్పంచ్ పార్నపల్లి రమేష్, సింగనమల ఆయకట్టు వైస్ ప్రెసిడెంట్ శివపురం ఎర్రిస్వామి కలవడం జరిగింది.

AP 4PG 30 05 2025 FRIDAY qxp_Layout 1 30-05-2025 05:42 AM Page 3



## సాయిబాబా ఆలయంలో యోగా శిక్షణ.



ఉరవకొండ. మే 29 (అనంత ప్రభ)

ఉరవకొండ పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో రోజుకి మూడు షిఫ్ట్ పద్ధతిన ప్రభుత్వ ఉద్యోగస్తులకు ప్రజలకు యోగా మాస్టర్ చేత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిరోజు యోగ ప్రక్రియ గురించి ప్రజలకు ఉద్యోగస్తులకు నేర్పిస్తున్నామని ఎంపీడీవో రవి ప్రసాద్, మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండరామిరెడ్డి తెలిపారు. గురువారం ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగిన యోగ శిక్షణ కార్యక్రమంలో రాయంపల్లి పంచాయతీ కార్యదర్శి మహేష్, ఈ ఓ ఆర్ డి సతీష్ కుమార్ ,ఉరవకొండ ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఐసిడిఎస్ హెల్త్ సూపర్వైజర్లు పలువురు మహిళలు యోగా శిక్షణ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

## నాడే ఇచ్చిన మాట నేడే నిలబెట్టుకుంటున్న రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

ముదిగుబ్బ. మే 29 (అనంత ప్రభ)

ధర్మవరం నియోజకవర్గంలోని ముదిగుబ్బ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పీఏచ్సీ) గత కొన్ని రోజులుగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. ఈ సమస్య వల్ల వైద్య సిబ్బంది, రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని ఆసుపత్రి సిబ్బంది గౌరవ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారికి తెలిపారు. విషయాన్ని తెలుసుకున్న మంత్రి గారు ప్రజల బాగోగులు, ప్రభుత్వ ఆసుపత్రుల ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని తక్షణమే స్పందించారు. ఎలాంటి ఆలస్యం చేయకుండా ముదిగుబ్బ పీఏచ్సీలో బోర్ వేయించే పనులను ఆదేశించారు. అతి తక్కువ సమయంలోనే బోర్ వేయింపు పూర్తవడం వల్ల ఆసుపత్రిలో తాగునీటి సమస్య పూర్తిగా పరిష్కారమైంది. ఈ చర్యతో వైద్య సిబ్బంది, రోగులు ఎంతో ఆనందం



వ్యక్తం చేశారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా, సమస్యల పరిష్కారంలో ప్రతిస్పందనాత్మకంగా వ్యవహరించే నేతగా సత్యకుమార్ గారు నిరూపించుకుంటున్నారు. నాడే ఇచ్చిన మాట నేడే నిలబెట్టుకుని, సేవే లక్ష్యం %-% అభివృద్ధే ధ్యేయం అనే ధృకృథంతో ముందుకు సాగుతున్నారు.

## ఘనంగా వివాహ వేడుకలు



ఉరవకొండ. మే 29 (అనంత ప్రభ)

బొమ్మనహాళ్ మండలం బల్లనగుడ్డం గ్రామంలో గురువారం పల్లయ్య వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పల్లయ్య ఆనంద కుమారుడు పి, కేశవ్, చిన్ని వివాహ వేడుకలు లో పలువురు వధూవరులను ఆశీర్వదించారు. ఉదయం 9 గంటల 29 నిమిషాలకు పెళ్లి కొడుకు పెళ్ళికూతురు మెడలో తాళి కట్టి ఒకటయ్యారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు లయన్, మా చన్న అతని భార్య లసుమక్క, పి గోపాల్, పురుషోత్తం, ఆదిమూర్తి, లలితమ్మ, పద్మావతి, శకుంతలమ్మ, పి సుజాత, పి, చిట్టమ్మ, పీ,వనజాక్షి, పి, లక్ష్మి, శ్యామలమ్మ, రాజమ్మ, గిరిజమ్మ, డి, లలితమ్మ,దీప, చిన్నారి, బాబు, తదితర కుటుంబ సభ్యులు పెళ్లికి హాజరై వధూవరులను ఆశీర్వదించి అచ్చింతలు వేశారు. బుధవారం రాత్రి గుర్రాలవాహనముతో మెరివిని నిర్వహించారు. అనంతరం వచ్చిన బంధువులకు, శ్రేయోభిలాషులకు విందు ఏర్పాటు చేశారు.







## తలకాయ కూర వండడం రావడం లేదా? ఇలా అయితే సింపుల్



తలకాయ కూర మటన్ విభాగం కిందకే వస్తుంది. మేక, గొర్రెల తలలతోనే ఈ కూరను వండుతారు. అందుకే మటన్ తినడం వల్ల కలిగే లాభాలన్నీ ఈ కూర తిడనం వల్ల కలుగుతాయి. మటన్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి మహిళలు అధికంగా తింటే మంచిది. వీరికి రక్తహీనత సమస్య అధికంగా ఉంటుంది. ఈ మటన్లో బి విటమిన్లు అధికంగా లభిస్తాయి.గర్భిణులు మటన్ తినడం వల్ల పుట్టబోయే బిడ్డకు చాలా లాభాలు కలుగుతాయి. మటన్లో ఉండే పొటాషియం రక్తపోటు, గుండెజబ్బులు, కిడ్నీ సంబంధ వ్యాధులు రాకుండా కాపాడతాయి. ఇందులో ఉండే కాల్షియం దంతాలు, ఎముకల గట్టిదనానికి సహకరిస్తాయి. తలకాయ కూర సులువుగా ఎలా వండాలో చూడండి.

%కావాల్సిన పదార్థాలు

తలకాయ మాంసం - అరకిలో
ఉల్లిపాయ - ఒకటి
అల్లం వెల్లుల్లి పేస్టు - రెండు స్పూన్లు
కారం - ఒక స్పూను
పసుపు - ఒక స్పూను
గరం మసాలా - ఒక స్పూను
కొత్తమీరు తరుగు - నాలుగు స్పూనులు
ధనియాల పొడి - ఒక స్పూను
ఉప్పు - రుచికి సరిపడా
కొబ్బరి తురుము - ఒక స్పూను
మిరియాల పొడి - అరస్పూను
(కొబ్బరి తురుము మీకు నచ్చితే వేసుకోవచ్చు. వేయకపోయినా రుచి బాగానే ఉంటుంది)

తయారీలో ఇలా

1. తలకాయ కూరను బాగా కడిగి పెట్టుకోవాలి.
2. ఉల్లిపాయలు నిలువుగా సన్నగా తురమాలి. స్టవ్ పై కుక్కర్ పెట్టి అందులో నూనె వేయాలి.
3. నూనె వేడెక్కాక ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి.
4. అల్లం వెల్లుల్లి పేస్టు కూడా వేయించాలి. పసుపు, కారం కూడా కలపాలి.
5. అందులో తలకాయ కూర వేసి మూత పెట్టి రెండు విజిల్స్ వచ్చేదాకా ఉడికించాలి.
6. స్టవ్ మీద మరో కళాయి పెట్టి కుక్కర్లోని కూరను ఇందులోకి మార్చాలి.
7. ఉప్పు కూడా వేసి కాసేపు ఉడికించాలి.
8. ముక్క 90 శాతం ఉడికిపోయాక మిరియాల పొడి, ధనియాల పొడి, గరం మసాలా, కొబ్బరి తురుము వేసి ఉడికించాలి. అప్పటికే కూర బాగా ఉడికి మంచి వాసన వస్తుంది.
9. స్టవ్ కట్టేశాక పైన కొత్తిమీర చల్లి సర్వ్ చేయాలి. నాన్ వెజ్ ప్రియులెందరికీ తలకాయ కూరంటే ప్రాణం. ప్రత్యేకంగా వండుకుని తింటారు. ఇలా వండుకుని తింటే చాలా టేస్టీగా ఉంటుంది.

## బేకింగ్ సోడాతో ఇలా చేస్తే ఫర్నీచర్‌పై మరకలు పోతాయి

ప్రతి ఇంట్లోనూ ఫర్నీచర్ ఉంటాయి. సోఫా, మ్యాట్రెసెస్, చైర్స్ ఇలా చాలా రకాలు ఉంటాయి. వీటిని క్లీన్ చేసేందుకు చాలా టిప్స్ పాటించాలి. దీని వల్ల సోఫాలు చక్కగా క్లీన్ అవుతాయి. మరి అలా ఎఫెక్టివ్‌గా ఎలా దులపాలో ఇప్పుడు చూద్దాం.

ముందుగా మ్యాట్రెసెస్, సోఫా ఇంట్లోని సోఫాని ముందుగా దుమ్ముపోయేలా పొడి గుడ్డతో దులపండి. ఇంట్లో వాక్యూమ్ క్లీనర్ ఉంటే దానిని కూడా వాడొచ్చు.


దుమ్ము దులిపేటప్పుడు కేవలం ఫర్నీచర్ ముందుగానే కాకుండా, మూలలు, వెనకాల మొత్తంగా పూర్తిగా దులపండి.కొన్నింటికి పాకెట్స్ ఉంటాయి. వాటిని కూడా చక్కగా క్లీన్ చేయండి.

ఇప్పుడు గోరువెచ్చని నీటిలో కొద్దిగా వెనిగర్ వేసి అందులో క్లాత్‌ని ముంచి దానిని స్క్వీజ్ చేసి చక్కగా ఫర్నీచర్‌ని క్లీన్ చేయండి. దీని వల్ల ఫర్నీచర్ చక్కగా క్లీన్ అవుతాయి.

ఇత్తడి వస్తువులు కూడా..

ఇంట్లో ఇత్తడి వస్తువులు కూడా ఉంటాయి. ఇవి కూడా త్వరగా మసకబారిపోతాయి. వీటిని కూడా చక్కగా క్లీన్ చేసుకోవచ్చు. ఇందుకోసం అరకప్పు డిష్ వాష్, ఓ టీస్పూన్ ఉప్పు, కొద్దిగా పిండిని కలిపి వీటిపై చల్లి తేలిగ్గా క్లీన్ చేయొచ్చు. దీంతో వస్తువులు చక్కగా తెల్లగా మెరుస్తాయి.

ఉడ్ ఫర్నీచర్..



ఇక ఉడ్ ఫర్నీచర్‌ని తుడిచేందుకు పొడి వస్త్రాన్ని వాడండి. వీటిని మరింతగా మెరిసేలా చేయాలంటే వ్యాక్స్, పాలిష్ కూడా చేయొచ్చు.

వీటిమూలల్లో కర్పూరం, నాప్తలీన్ బాల్స్ వేయడం వల్ల అవి తేమని గ్రహించి పురుగు పట్టకుండా చూ-స్తాయి. కాబట్టి, రెగ్యులర్‌గా వీటిని చక్కగా ఇలా క్లీన్ చేసుకోవచ్చు.

అదే విధంగా, దుమ్ముని క్లీన్ చేయాలంటే డిష్ వాష్ తీసుకుని నీటిలో కలిపి అందులో సాఫ్ట్ క్లాత్‌ని ముంచి బయటికి తీసి పిండి తడి గుడ్డతో ఫర్నీచర్‌ని రుద్దాలి.

తర్వాత పొడిగుడ్డతో తుడిచి వీటిని చక్కగా తుడవండి.

ఇలా క్లీన్ అయిన ఫర్నీచర్‌ని పూర్తిగా ఆరబెట్టండి.

పాతపాలిష్‌ని తొలగించడం..

కొన్ని వస్తువులు పాత పాలిష్‌తో చూడ్డానికి అంత బాగుండవు. వీటిని క్లీన్ చేయాలంటే.. ముందుగా కొద్దిగా టీ బ్యాగ్స్ తీసుకుని వేడినీటిలో వేసి డికాషన్ చేయాలి. ఇది గోరువెచ్చగా అయ్యే వరకూ ఉంచి గుడ్డపై దీనిని పోస్తూ కొద్దికొద్దిగా తుడవాలి. టీ నుంచి వచ్చే టానిక్ యాసిడ్ వుడ్‌ని క్లీన్ చేస్తుంది.

మరకలు దూరమవ్వాలంటే..

## పైనాపిల్ హల్వా, ఇలా చిటికెలో చేసేయచ్చు



పైనాపిల్ పేస్ట్రీలు, కేకులు అంటే ఎంతో మందికి ఇష్టం. వాటి ఫ్లేవర్ మనసును లాగేస్తుంది. ఇంట్లోనే చాలా తక్కువ సమయంలో సులువుగా పైనాపిల్ హల్వాను చేసుకోవడం ఇక్కడ చెప్పాం. ఇది రుచితో పాటూ ఎంతో ఆరోగ్యాన్ని అందిస్తుంది. పిల్లలకు చాలా నచ్చేలా ఉంటుంది దీని టేస్ట్. ఎలా చేయాలో చదవండి మరి.

కావాల్సిన పదార్థాలు

పైనాపిల్ ముక్కలు - రెండు కప్పులు
పంచదార - 200 గ్రాములు
కోవా - అర కప్పు
నెయ్యి - రెండు స్పూనులు
యాలకుల పొడి - ఒక టీస్పూను
జీడిపప్పులు - నాలుగు
కిస్‌మిస్‌లు - ఎనిమిది

తయారీ ఇలా

1. పైనాపిల్ పండ్లను చిన్న ముక్కలుగా కోసుకోవాలి.
2. ముక్కలు పొడిపొడిగా ఉండేలా చూసుకోవాలి. నీళ్లు ఉండకూడదు.
3. స్టవ్ పై కళాయి పెట్టి నెయ్యి వేయాలి. అందులో పైనాపిల్ ముక్కలను వేసి వేయించాలి.
4. ముక్కలు కాస్త వేగి మెత్తగా అవుతాయి. ఆ సమయంలో పంచదార, కోవా ముద్ద కూడా వేసి బాగా కలపాలి.
5. యాలకుల పొడి, జీడిపప్పులు తురుములు కూడా వేసి బాగా కలపాలి.
6. అంతా దగ్గరగా ముద్దలా అయ్యేదాకా కలియబెట్టాలి. స్టవ్ చిన్న మంట మీద ఉండేలా చూసుకోవాలి. లేకుంటే మాడిపోయే ప్రమాదం ఉంది. చివరగా కిస్‌మిస్‌లు చల్లి స్టవ్ కట్టేయాలి. అంతే టేస్టీ పైనాపిల్ హల్వా రెడీ అయినట్టే. మీరు వండుతున్నప్పుడే మంచి సువాసన వస్తుంది హల్వా.
7. ఒక ప్లేటులో పైనాపిల్ హల్వాను వేసి ముక్కలుగా కోసుకోవాలి.

తింటే ఎన్ని ప్రయోజనాలో...

పైనాపిల్ పండు కొయ్యడం కష్టమని చాలా మంది కొనడానికే ఇష్టపడరు. కానీ దాని వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఈ పండు ఒక్కసారి మూడు ముక్కల దాకా తినగలరు. ఆ తరువాత కొంచెం నాలుక పూసినట్టు అవుతుంది. అదే ఇలా హల్వా చేసుకుంటే ఎంతైనా తినేయగలరు. ఈ పండులో 85 శాతం నీరే. చక్కెర 13 శాతమే ఉంటుంది. వీటిలో %ఎ, దీ, జ% విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. దీని తినడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు కూడా కరుగుతాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పండుకు కాస్త తేనె రాసుకుని తింటే శక్తి పెరుగుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి అనాస చాలా మేలు చేస్తుంది. ఈ పండు రసం గొంతు నొప్పిని తగ్గిస్తుంది. దీనిలో ఉండే పోషకాలు చర్మాన్ని మెరిపిస్తాయి. కంటి చూపును మెరుగుపరచడంలో కూడా ఇవి ముందుంటాయి.

# తండేల్ తర్వాత భారీగా పెరిగిన సాయిపల్లవి ఆస్తులు..



భారతీయ చిత్ర పరిశ్రమలో ఎందరో హీరోయిన్లు వచ్చారు, వెళ్లారు .. కానీ కొందరు మాత్రమే ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేశారు. ఇలాంటి వారిలో లేడీ పవర్‌స్టార్ సాయిపల్లవి కూడా ఒకరు. ఎక్స్‌పోజింగ్, గ్లామర్ షోకు దూరంగా నటనకు ప్రాధాన్యమున్న పాత్రల్లో నటిస్తూ దూసుకెళ్తున్నారు సాయిపల్లవి. ఆమె ఓ సినిమా చేసిందంటే ఖచ్చితంగా అందులో ఏదో ఒక విషయం ఉంటుందని ప్రేక్షకులు అనుకునే స్థాయికి సాయిపల్లవి చేరుకున్నారు. ఈరోజు సాయిపల్లవి పుట్టినరోజు.. ఈ సందర్భంగా ఆమె గురించి ఆసక్తికర విషయాలు మీకోసం?

9 మే 1992న తమిళనాడులోని కోటగిరిలో జన్మించారు సాయిపల్లవి. ఆమె పూర్తి పేరు సాయిపల్లవి సెంథామరై కణ్ణన్. స్వతహాగా డాక్టర్ కాబోయే యాక్టర్ అయ్యామని చాలా మంది నటీనటులు చెబుతుంటారు. కానీ డాక్టర్ చదివిన తర్వాత యాక్టర్ అయిన అతికొద్దిమంది నటీనటుల్లో సాయిపల్లవి కూడా ఒకరు. జార్జియాలోని బిసి స్టేట్ మెడికల్ యూనివర్సిటీలో ఎంబీబీఎస్ చదివారు పల్లవి. డ్యాన్స్ అంటే ఎంతో ఇష్టపడే సాయిపల్లవి తొలుత విజయ్ టీవీలో ఓ డ్యాన్స్ షోలో పార్టిసిపేట్ చేశారు. ఆ తర్వాత 2009లో ఈటీవీలో ప్రసారమైన పాపులర్ డ్యాన్స్ ఢీ అల్టిమేట్ డ్యాన్స్ షో పాల్గొన్నారు. అంతకుముందు కస్తూరి మాన్, ధామ్ ధూమ్ అనే సినిమాల్లో చిన్న పాత్రల్లో మెరిశారు.

ప్రేమమ్‌తో హీరోయిన్‌గా ఎంట్రీ 2015లో మలయాళంలో వచ్చిన ప్రేమమ్‌తో సాయిపల్లవి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఈ సినిమాకు స్వయంగా కొరియోగ్రాఫర్‌గానూ ఆమె వ్యవహరించారు. ఫిదా సినిమాలో భానుమతిగా తెలుగువారిని పలకరించిన సాయిపల్లవి నాటి నుంచి కుర్రాళ్లకు ఫేవరెట్ హీరోయిన్‌గా మారిపోయారు. ఆ వెంటనే మిడిల్ క్లాస్ అబ్బాయి, పడిపడి లేచే మనసు, లవ్ స్టోరీ, శ్యామ్ సింగరాయ్, విరాట పర్వం, తండేల్ సినిమాలలో నటించారు. గ్లామర్ షోకు, స్కిన్ షోకు దూరంగా ఉండే సాయిపల్లవి కోట్ల రూపాయల రెమ్యునరేషన్ ఇచ్చినా ఆ ప్రాజెక్ట్స్ చేయరు.

డ్యాన్సర్ టూ లేడీ పవర్‌స్టార్ సాయిపల్లవి వివాదాలకు దూరం.. తన పనేంటో తాను చూసుకుని వెళ్లిపోతుంది. ఒకప్పుడు డ్యాన్స్ షో మధ్యలోనే ఎలిమినేట్ అయి ఇప్పుడు లేడీ పవర్‌స్టార్‌గా ఎదిగిన సాయిపల్లవి జీవితం ఎందరికో ఆదర్శం. ఐశ్వర్యరాయ్, మాధురి దీక్షిత్ అంటే ఆమెకు ఎంతో ఇష్టం. నటి, డ్యాన్సర్ కావడం వెనుక తనకు వారిద్దరే ఆదర్శమని సాయిపల్లవి పలు సందర్భాల్లో తెలిపారు కూడా. అందరు హీరోయి-న్స్ మాదిరిగా వాణిజ్య ప్రకటనల్లో నటించి కోట్ల రూపాయలు సంపాదించాలని ఆమె అస్సలు అనుకోదు.

కోట్లు ఆఫర్ చేసినా నో బ్రాండ్ అండార్స్‌మెంట్స్ విషయంలోనూ ఆమె చాలా పక్కాగా ఉంటారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనల్లో తాను నటించనని చాలా హుందాగా తెలిపారు సాయిపల్లవి. తండేల్‌తో ఈ ఏడాది ఘన విజయం అందుకున్న సాయిపల్లవి రీసెంట్‌గా బాలీవుడ్‌లో అడుగుపెట్టారు. ఏక్‌దీన్‌తో పాటు ఏకంగా రణబీర్ కపూర్ సం-సన రామాయణ సినిమాలో సీత క్యారెక్టర్ దక్కించుకుంది. ఈ సినిమాలతో నార్త్ ఆడియన్స్‌ను కూడా ఆమె ఫిదా చేసే అవకాశం లేకపోలేదు. ఇండస్ట్రీలో అడుగుపెట్టి దాదాపు పదేళ్లు కావొస్తుండగా భారతదేశంలో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకునే నటీమణుల్లో సాయిపల్లవి కూడా ఒకరు.

సినిమాకు రూ.8 కోట్ల రెమ్యునరేషన్ అమరన్ సినిమాకు రూ.5 కోట్ల రెమ్యునరేషన్ తీసుకున్న సాయిపల్లవి ఆ సినిమా తర్వాత నుంచి తన పారితోషికాన్ని రూ.8 నుంచి రూ.10 కోట్ల మధ్యలో ఫిక్స్ చేసినట్లు టాక్. రామాయణ కోసం ఆమె భారీ మొత్తం ఛార్జ్ చేస్తున్నట్లు ఫిలింనగర్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. సాయిపల్లవి ఆస్తుల విలువ రూ.50 కోట్ల వరకు ఉంటుందని సోషల్ మీడియా టాక్. తన సహజ నటనతో కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకున్న సాయిపల్లవి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని కోరుకుంటోంది ఫిల్మీబీట్.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-వైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచిది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉ ంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?



సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# కలియుగం 2064 మూవీ రివ్యూ అండ్ రేటింగ్

ప్రపంచ యుద్ధం తర్వాత సంపన్న వర్గం రెసిడెంట్స్ అనే ప్రాంతాన్ని నిర్మించుకొంటారు. ఇక ఆకలికి అలమటించే పేదవాళ్లంతా లిబరేటర్స్‌గా ఓ రకమైన బానిసలుగా బతుకుతుంటారు. ఈ పరిస్థితుల్లో లిబరేటర్స్‌కు చెందిన భూమి (శ్రద్దా శ్రీనాథ్), మరో వ్యక్తి (కిషోర్) రెసిడెంట్స్ వర్గానికి చెందిన థామస్ (ఇనియన్ సుబ్రమణి) చేతిలో బందీలుగా మారిపోతారు

రెసిడెంట్స్ అనే వర్గాన్ని ఎందుకు క్రియేట్ చేశారు? అలాగే లిబరేటర్స్‌ను ఎందుకు బందీలుగా మార్చారు? భూమిని థామస్ బంధించింది ఎందుకు? పేద వాళ్లను బందీగా చేసిన థామస్ టార్గెట్ ఏమిటి? భూమి, కిషోర్ ఎలాంటి వివక్షను అనుభవించారు? అసలు రతి ఎవరు? 2064 సంవత్సరంలో జరిగే సంఘటనలకు కల్కికి ఉన్న సంబంధం ఏమిటి? కల్కి వచ్చి రెసిడెంట్స్‌ను శిక్షించాడా? లిబరేటర్స్‌కు ఎలాంటి స్వేచ్ఛను భూమి కల్పించింది? అనే ప్రశ్నలకు సమాధానమే కలియుగమ్ 2064 సినిమా కథ. ప్రపంచ యుద్ధం తర్వాత ఆహారం కరువై, నీటి ఎద్దటి ఏర్పడితే ఏం జరుగుతుందనే ఆసక్తికరమైన పాయింట్‌తో ఓ యాక్షన్, థ్రిల్లర్‌ను ప్రమోద్ సుందర్ ఆసక్తికరంగా తెరకెక్కించారు. ఇప్పటి వరకు ఏ సినిమాలోను టచ్ చేయని పాయింట్‌ను తీసుకొని ప్రేక్షకుడికి కొత్త అనుభూతిని పంచే ప్రయ-త్నం అందించాలనే తపన దర్శకుడిలో కనిపించింది. కానీ, కథ, కథనం, పాత్రల డిజైన్‌ను ఇంకా అర్ధవంతంగా చేసి ఉంటే.. డెఫినెట్‌గా ఫీల్ గుడ్ థ్రిల్లర్ అయి ఉండేదనిపిస్తుంది. బాగా బతుకాలనుకొనే వారు సాధారణ ప్రజలను బానిసలుగా చేసుకోవాలనుకొంటారనే పాయింట్‌ను తెర మీద ఆసక్తికరంగా చూపించాడు. భీకర యుద్దాల తర్వాత సాధారణ ప్రజలకు సంబంధించిన ఆహార భద్రతపై ఆలోచింప చేసే విధంగా సినిమాను రూపొందించారు.

విభిన్నమైన పాత్రలతో ఆకట్టుకొనే శ్రద్దా శ్రీనాథ్ మరోసారి బరువైన, భావోద్వేగంతో కూడిన పాత్రతో ఆకట్టుకొన్నారు. సినిమాలోని ప్రధాన సన్నివేశాలను ఆమె తన పెర్ఫార్మెన్స్ ద్వారా ఎలివేట్ చేసిన విధానం బాగుంది. కిషోర్, ఇనియన్ సుబ్రమణి ఇప్పటి వరకు తెర మీద కనిపించని పాత్రల్లో నటించడమే కాకుండా మెప్పించారు. ఈ పాత్రల డెప్త్ ఇంకా ఉండి ఉంటే.. కల్కి జోనర్‌లో బెటర్‌గా ఉండేదనిపిస్తుంది. ఇతర పాత్రల్లో నటించిన వారంతా పర్వాలేదనిపించారు. టెక్నికల్ విషయాలకు వస్తే.. ఈ సినిమాకు సినిమాటోగ్రఫి, మ్యూజిక్, ఆర్ట్ విభాగాల పనితీరు హైలెట్. డిఫరెంట్ టోన్‌తో సన్నివేశాలను కే రామ్ చరణ్ అద్భుతంగా తెరకెక్కించారు. ఈ సినిమా కోసం వాడిన లైటింగ్, కలర్ ప్యాటర్న్ సీన్లను మరింత రిచ్‌గా కనిపించేలా చేసింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ పలు సన్నివేశాలను ఎలివేట్ చేయడమే కాకుండా ఓ మూడ్‌ను క్రియేట్ చేసింది. ఆర్ట్ డిపార్ట్‌మెంట్ ఈ సినిమాకు ప్లస్ పాయింట్. అలాగే నిర్మాతలు కేఎస్ రామకృష్ణ, కే రామ్ చరణ్ అనుసరించిన నిర్మాణ విలువలు సినిమాపై వారికి ఉండే అభిరుచి, తపన కనిపించింది. ప్రొడక్షన్ వాల్యూస్ హై రేంజ్‌లో ఉన్నాయి. యుద్దాల వల్ల ఆహార, నీటి కొరత ఏర్పడితే.. మానవుడు ఎలాంటి భరి తెగింపుకు దిగుతాడు. వారి ఆహారం ఏమౌ ఉంటుందనే విషయాన్ని భవిష్యత్‌లోకి వెళ్లి తన విజన్‌ను దర్శకుడు ప్రమోద్ ఆవిష్కరించిన తీరు ఆలోచింప చేస్తుంది. అలాగే కల్కి సినిమా రేంజ్‌లో ఆ సినిమా కంటే ముందే ఇలాంటి పాయింట్‌ను ఆయన ఆలోచించడం ఆయన టాలెంట్‌కు నిదర్శనంగా నిలిచింది. అయితే కథ, కథనాలపై మరింత కసరత్తు చేయకపోవడం ఈ సినిమాకు మైనస్ పాయింట్‌గా కనిపిస్తుంది. కల్కి తరహా జోనర్ సినిమాలను ఇష్టపడే వారికి డెఫినెట్‌గా ఈ సినిమా నచ్చుతుంది. శ్రద్దా శ్రీనాథ్, ఇనియన్, కిషోర్ పెర్ఫార్మెన్స్ కొత్త అనుభూతిని క్రియేట్ చేస్తుంది. కొత్తదనం కోసం తపించే ప్రేక్షకులకు సినిమాలోని సన్నివేశాలు, కథ డెఫినెట్‌గా ఓ థ్రిల్‌ను అందిస్తాయి. ఈ సినిమాను థియేటర్‌లోనే చూడండి..

లు అనుకోదు.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com